క్లుప్తంగా

సెమీ క్రిస్మస్ వేడుకలు



డోర్నకల్: స్థానిక రాజుతండాలోని సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందస్తుగా నిర్వహించిన వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ భూక్యా సాల్మన్ క్రిస్మస్ కేక్ కట్ చేశారు. వేడుకలను పురస్కరించుకుని విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హెచ్‌ఎం సరిత, హలీమా, భారతి, వసంత, మౌనిక పాల్గొన్నారు.

విజయవంతం చేయండి



దంతాలపల్లి: శ్రీశ్రీ కళావేదిక ప్రపంచ తెలుగు ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎస్సై రమేష్‌బాబు కోరారు. కళావేదిక తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి చిర్ర సతీష్‌తో కలిసి బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఉత్సవాల వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. చిర్ర సతీష్ ఆధ్వర్యంలో ఈనెల 16, 17న ఆంధ్రప్రదేశ్ పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం బుద్దాల కన్వెన్షన్ హాలులో జరిగే ప్రపంచ తెలుగు ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ ప్రకాష్‌రెడ్డి, మహిళా కానిస్టేబుల్ ప్రియాంక పాల్గొన్నారు.

ఎంపీపీపై అవిశ్వాసం ఉత్తి ముచ్చటే



నెల్లికుదురు: మండల పరిషత్ అధ్యక్షురాలిపై కొంతమంది ఎంపీటీసీలు కలిసి అవిశ్వాసం పెడతామని చేస్తున్న ప్రచారం ఉత్తి ముచ్చటేనని ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ ఎంపీపీపై అవిశ్వాసం పెడతామని కొంతమంది గిట్టని ఎంపీటీసీలు అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు వెన్నాకుల వాణి శ్రీనివాస్, బత్తిని అనిల్, వేశాల క్రిష్ణయ్య, శుభాషిణి కళాధర్‌రాజు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగుల నుంచి వసూలు



ఫోన్‌పే ద్వారా రూ. 10 వేలు పంపిన రశీదు

మహబూబాబాద్ అర్బన్: గిరిజన ఆశ్రమ పాఠశాల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న సీఆర్టీ ఉపాధ్యాయుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారు. రెన్యూవల్ పేరిట చోటా మోటా లీడర్లు హైదరాబాద్ కమిషనర్ కార్యాలయానికి వెళ్లడానికి ఖర్చులు నిమిత్తం వసూలు చేస్తున్నారు. జిల్లాలో సుమారు 95 మంది ఉద్యోగులు ఉండగా ఒక్కొక్క సీఆర్టీ నుంచి రూ.10, రూ.20వేల మేర ఫోన్‌పే, గుగూల్‌పే, బ్యాంక్ అకౌంట్ల ద్వారా వసూళ్లు చేసినట్లు సమాచారం.

గ్యాస్ ఏజెన్సీల వద్ద బారులుదీరిన జనం



తొర్రూరు: కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో ఒకటైన రూ.500 గ్యాస్ సిలిండర్ లబ్ధి పొందాలంటే ఈ–కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని వస్తున్న అసత్య ప్రచారానికి గ్యాస్ ఏజెన్సీల వద్ద జనం బారులు దీరుతున్నారు. మూడు రోజులుగా డివిజన్ కేంద్రంలోని గ్యాస్ ఏజెన్సీ ఎదుట వేకువ జాము నుంచి రాత్రి వరకు క్యూలో నిల్చుంటున్నారు. ఈ– కేవైసీకి, ప్రభుత్వ పథకానికి సంబంధం లేదని చెప్పినా ప్రజలు వినడం లేదని గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది తెలిపారు. గ్యాస్ కనెక్షన్‌కు ఈ-కేవైసీ ఎప్పుడైనా అనుసంధానం చేసుకోవచ్చని, దానికి చివరి గడువు లేదని కార్యాలయ సిబ్బంది పేర్కొన్నారు. మరో వైపు వృద్ధులు, మహిళలు ఉదయమే వచ్చి ఏజెన్సీల ముందు నానా తంటాలు పడుతున్నారు.

ఎండిన చెట్ల తొలగింపు

కొత్తగూడ: మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ప్రమాదకరంగా మారిన ఎండిన చెట్లను సర్పంచ్ మల్లెల రణధీర్ బుధవారం తొలగించాడు. కోతులు ఊపినప్పుడు ఎండిన కొమ్మలు విరిగి మీద పడుతుండేవన్నారు. అలాగే ఉంటే ప్రమాదం జరుగుతుందని పూర్తిగా తొలగించినట్లు సర్పంచ్ తెలిపాడు.

వైఎస్సార్ హయాంలోనే ఇందిరమ్మ ఇళ్లు

● ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి హయాంలో మాత్రమే ఇందిరమ్మ ఇళ్ల వచ్చాయని, మళ్లీ సీఎం రేవంత్ రెడ్డి పేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తారని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా 100 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశాడు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆరు గ్యారంటీలతో ప్రతి ఒక్క కుటుంబం లబ్ధి పొందుతుందన్నారు. సీఎం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు. నియంతృత్వ పాలనను తిరస్కరిస్తూ ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని తెలిపాడు. కార్యక్రమంలో తహసీల్దార్లు భగవాన్ రెడ్డి, అశోక్, మండల అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, అల్లం నాగేశ్వరరావు, కూరెల్లి సతీష్, చిట్టెం వెంకన్న, ఆర్‌బిలు బషీర్, కృష్ణప్రసాద్, పోతరాజు రాజు, భూక్య శ్రీను, ఖలీల్, శంతన్ రామరాజు, ఇస్లావత్ బాలాజీ, వైఎస్సార్ టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాములునాయక్ పాల్గొన్నారు.

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి

శాసనసభ సమావేశాల్లో వీఆర్‌ఏల సమస్యలపై ప్రస్తావించాలని వీఆర్‌ఏ జేఏసీ నాయకులు బెజ్జం భరత్ కుమార్, గుర్రాల విద్యాసాగర్, అలువాల సుధాకర్, ధరావత్ నరేష్, గడ్డి బిక్షపతి, రవి, శ్రీవాత్సవ కోరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్‌ను వీఆర్‌ఏ యూనియన్ నాయకులు బుధవారం కలిసి బొకే అందజేసి సన్మానించారు.



మహబూబాబాద్ రూరల్: చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

ఎమ్మెల్యేను కలిసిన ఉపాధ్యాయ సంఘం నాయకులు

మహబూబాబాద్ అర్బన్: ఎమ్మెల్యే మురళీనాయక్‌ను టీఎస్ యూటీఎఫ్, పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి బొకేను అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్, జిల్లా కార్యదర్శులు హుస్సేన్, మంజుల, అడిట్ కమిటీ సభ్యులు హరినాయక్, సంజీవ, ప్రవీణ్, ప్రసాద్, రహమాన్, బాలు నాయక్, పీఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శి పులి దేవేందర్, శ్రీనివాస్, సంపత్, శివ, ప్రసాద్, సత్యనారాయణ, సాధిక్, కిరణ్ పాల్గొన్నారు.



మహబూబాబాద్ అర్బన్: ఎమ్మెల్యేకు బొకే ఇస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

నోట్‌బుక్స్ అందజేసి శుభాకాంక్షలు

కేసముద్రం: మహబూబాబాద్‌లో ఎమ్మెల్యే మురళీనాయక్‌కు మండలంలోని సబ్‌స్టేషన్‌తండా జీపీ సర్పంచ్ గుగులోతు వెంకన్న ఆధ్వర్యంలో బుధవారం బొకేలకు బదులుగా, నోట్‌బుక్స్ అందజేసి వినూత్న రీతిలో శుభాకాంక్షలు తెలిపారు. బొకేలకు బదులుగా పేదల కోసం అవసరమయ్యే వస్తువులను తీసుకురావాలని ఎమ్మెల్యే ఇచ్చిన పిలుపుమేరకు రూ.2వేల విలువైన నోట్‌బుక్స్‌ను అందజేసినట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో రామునాయక్, బిచ్చానాయక్, వీరోజినాయక్, వీరన్న పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

● ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

కురవి: డోర్నకల్ నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని అయ్యగారిపల్లి, నేరడ శివారు చీమ్లా తండా, సూదనపల్లి, కురవి శివారు లింగ్యా తండా, సీరోలు మండలం కొత్తూరు(జీ) శివారు గుజిలితండాల్లో పర్యటించారు. పలు గ్రామాల్లో కార్యకర్తల కుటుంబాలను పరామర్శించాడు. ఈ సందర్భంగా కార్యకర్తలతో మాట్లాడుతూ.. గ్రామాల్లో కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు. కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానన్నారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం గ్రామాల్లో పర్యటిస్తానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం, నాయకులు బండి శ్రీనివాస్, ఎర్రనాగేశ్వర్‌రావు, బాదావత్ రామునాయక్, బండి లక్ష్మారెడ్డి, దొంగలి జనార్దన్‌రెడ్డి, ఇస్లావత్ సుధాకర్, గొల్లపల్లి రజనీకాంత్, జక్కుల నాగన్న, రవీందర్ రెడ్డి, బాలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్కూల్ అభివృద్ధికి సహకరించాలి

మరిపెడ రూరల్: మండల కేంద్రంలోని టీడబ్ల్యూఆర్‌ఎస్ గర్ల్స్ పాఠశాల అభివృద్ధికి సహకరించాలని పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీవాణి కోరారు. ఈమేరకు బుధవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో పాఠశాల పేరెంట్స్ ఆధ్వర్యంలో డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందంతో పాటు పేరెంట్స్ కమిటీ సభ్యులు శ్రీరాములు, ఉపేందర్, వెంకన్న, సురేష్, పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.



కురవి: ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌ను సన్మానిస్తున్న కార్యకర్తలు

ఎమ్మెల్యేకు వినతి

మరిపెడ: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్‌కు మండల వీఆర్‌ఏలు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఉస్సేన్, తూళ్ల నాగమణి, వినయ్, రాజు, నాగరాజు, ప్రణయ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా

నెల్లికుదురు: బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని ఎవ్వరు అధైర్యపడొద్దని మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా ఉన్నా.. లేకున్నా నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటూ అభివృద్ధిపై, పార్టీ బలోపేతానికి కృషి చేస్తూనే ఉంటానన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని తన ఓటమికి ఎవ్వరు బాధపడకుండా రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ జెండాను ఎగుర వేసేందుకు అందరు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి, రైతుసమితి జిల్లా కోఆర్డినేటర్ బాలాజీ నాయక్, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, జెడ్పీటీసీ సభ్యుడు మేకపోతుల శ్రీనివాసరెడ్డి, వెంకన్న, బీముడు, విజయ్ యాదవ్, రమేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శంకర్‌నాయక్

17నుంచి ధనుర్మాసోత్సవాలు



గార్ల: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో ఈనెల 17 నుండి జనవరి 15 వరకు ధనుర్మాసోత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ అర్చకుడు కాండూరి లక్ష్మీనారాయణాచార్యులు బుధవారం తెలిపారు. 17 నుంచి జనవరి 15 వరకు వచ్చే 4 శుక్రవారాల్లో గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక కుంకుమపూజలు, జనవరి 1న నూతన సంవత్సరం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, 12న కుడారై ఉత్సవం, దివ్య పాయాస నైవేద్యం, 14న గోదారంగనాథుల కల్యాణం, 15న మకర సంక్రాంతి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు, ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ అర్చకులు కోరారు.

బాల్యవివాహాలను అరికట్టాలి



అవగాహన కల్పిస్తున్న నల్లమాస అరుణ

గార్ల: బాల్యవివాహాలు, భ్రూణహత్యలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా మహిళా సాధికారిత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నల్లమాస అరుణ పిలుపునిచ్చారు. బుధవారం గార్ల కస్తూర్బాగాంధీ పాఠశాలలో బాలల హక్కులపై బాలికలకు ఆమె అవగాహన కల్పించారు. తల్లితండ్రులు బాలికలను కూడా బాలురతో సమానంగా చూడాలని సూచించారు. గ్రామాల్లో బాల్య వివాహాలు, భ్రూణ హత్యలకు పాల్పడిన వారి గురించి హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 181, 1930, 100 సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అనంతరం బాలికలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ వెంకటేష్, టీం సభ్యులు సరోజ, సంధ్యారాణి పాల్గొన్నారు.

క్యాంపు కార్యాలయాన్ని వినియోగంలోకి తెస్తారా?

మరిపెడ: గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నిరుపయోగంగా ఉన్న మరిపెడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఇప్పటికైన వినియోగంలోకి తెస్తారా లేదా అని బీఎస్పీ మహిళా జిల్లా ఇన్‌చార్జ్ గుగులోతు పార్వతిరమేష్ నాయక్ పాలకులను ప్రశ్నించారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలో సుమారు రూ.కోటి పెట్టి నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు గుగులోతు నితిన్, శ్రీను నాయక్, ఎల్ల రెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పోలి పాడ్యమి పూజలు



మహబూబాబాద్ రూరల్: కోనేరులో దీపాలు వదులుతున్న భక్తులు



గూడూరు: పాకాలవాగులో దీపాలు వదిలేందుకు వెళ్తున్న మహిళలు

మహబూబాబాద్ రూరల్: భక్తిశ్రద్ధలతో పోలి పాడ్యమి పూజలను మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా భక్తులు బుధవారం ఆచరించారు. ముఖ్యంగా కార్తీక మాసం మొత్తం నెల రోజుల వ్యవధిలో ఎవరైనా సరే దీపాలు వెలిగించని వారు మార్గశిర మాసం ప్రారంభం రోజున పోలి పాడ్యమి సందర్భంగా బుధవారం రోజును విశేషంగా భావిస్తూ దేవాలయాలకు వెళ్లి దీపాలు వెలిగించి పూజలు చేశారు. దేవాలయాల్లో ప్రత్యేకంగా కోనేరులు ఏర్పాటు చేయగా భక్తులు దీపాలు వెలిగించి అందులో వదిలారు.

గూడూరు: గూడూరు శివారు పాకాలవాగు ఒడ్డున బుధవారం ఉదయం తెల్లవారు జామున 5 గంటలకు మార్గశిర మాసం మొదలు పోలిపాడ్యమిని పురస్కరించుకొని భక్తులు గంగా గౌరీదేవి పూజలు చేసి, పారే నీటిలో అరటి మట్టల్లో వెలిగించిన దీపాలతో గంగా హారతి సమర్పించారు. కార్యక్రమంలో శివాలయ అర్చకులు సతీష్‌పాండ్యే, ఆశీష్‌పాండ్యే గంగా హారతి అనంతరం శివాలయంలో భక్తులచే అభిషేకాలు చేయించారు. అనంతరం మహిళలు ఆలయంలో కొలువుదీరిన పార్వతీదేవి అమ్మవారికి ఒడి బియ్యం పోసి, వాయినాలు ఇచ్చుకున్నారు.

సంఘం బలోపేతానికి కృషి



మాట్లాడుతున్న పీరయ్య

నెహ్రూసెంటర్: ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ అనుబంధ సంఘాల బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ గుగ్గిళ్ల పీరయ్యమాదిగ అన్నారు. శాగంటి రమేష్ అధ్యక్షతన అనుబంధ సంఘాల సమావేశం జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా, మండల, గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమం చివరి దశలో ఉందని, మాదిగలందరూ ఉద్యమంలో పాల్గొని ఉద్యమాన్ని బలోపేతం చేయాలని సూచించారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పోలెపాక ప్రవీణ్, శంకర్, అబ్బూరి వినోద్‌రెడ్డి, ఎండి. రజియా, కత్తుల రేణుక, బిక్షపతి, ఈదురు సైదులు పాల్గొన్నారు.

ప్రజలు అన్నివిధాలా సహకరించాలి

మహబూబాబాద్: మానుకోట పట్టణాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన లేని పట్టణంగా మార్చుటకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి కోరారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బుధవారం వివేకానందా సెంటర్‌లోని పబ్లిక్ టాయిలెట్ వద్ద ముగ్గులు వేసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. పారిశుద్ధ్యం విషయంలోనూ ప్రజలు అన్నివిధాలా సహకరించాలని, ప్రధానంగా తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, బీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్, కౌన్సిలర్ వెంకన్న, మెప్మా డీఎంసీ విజయ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, పర్యావరణ అధికారి క్రాంతి పాల్గొన్నారు



అవగాహన కల్పిస్తున్న చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

కొన్ని నిబంధనల సడలింపుతో..

● టీఎస్ బీపాస్ సక్సెస్
● ఆ విధానంతో 750 గృహ అనుమతులు
● 16 లేఅవుట్ దరఖాస్తులు రాగా 10కి అనుమతులు

మహబూబాబాద్: టీఎస్ బీపాస్ విధానంతో మొదట దరఖాస్తులన్నీ చాలా వరకు తిరస్కరించారు. నిబంధనల ప్రకారం లేవని, ప్రధానంగా 40ఫీట్ల రోడ్లు జిల్లా కేంద్రంలో 90శాతం కాలనీల్లో లేవు. అది ప్రధాన సమస్య కాగా ఆ తర్వాత ప్రభుత్వం అంతర్గత రోడ్లు ఇతరత్రా వాటిని మినాహించగా ఆ విధానం సక్సెస్ అయ్యింది. ఆ విధానంతోనే లేఅవుట్ అనుమతులు ఇస్తున్నారు. మానుకోట మున్సిపాలిటీలో 36 వార్డులు ఉన్నాయి. కాగా అన్ని మున్సిపాలిటీల్లో 2020 డిసెంబర్ నుంచి ప్రభుత్వం టీఎస్ బీపాస్ ద్వారా ఇంటి అనుమతులు, లేఅవుట్ అనుమతులు ఇవ్వాలని జీఓ జారీ చేసింది. కాని ఆ నిబంధనల ప్రకారం మానుకోట మున్సిపాలిటీలో అనుమతులు సాధ్యం కాలేదు. మున్సిపాలిటీలో సుమారు 72 దరఖాస్తులు రాగా అన్నింటిని అధికారులు తిరస్కరించారు. ఆ తర్వాత ప్రభుత్వం దృష్టికి అధికారులు సమస్యలను తీసుకెళ్లారా లేదా ప్రభుత్వమే కొన్ని నిబంధనలు సడలించారో తెలియదు కాదు కాని సడలింపుతోనే అనుమతులు సాధ్యమయ్యాయి. మానుకోట మున్సిపాలిటీలో ప్రధాన రహదారులు మినహా అన్నిరోడ్లు 18 ఫీట్ల నుంచి 24 ఫీట్లలోపే ఉన్నాయి.

మూడు రకాలుగా అనుమతులు

ఇన్‌స్టాంట్ రిజిస్ట్రేషన్ విధానంలో 75 గజాలలోపు ఎలాంటి ఫీజులు లేకుండానే నిబంధనలకు అనుమతులు. ఇన్‌స్టాంట్ అప్రూవల్ విధానంలో 76 గజాల నుంచి 600 గజాల వరకు 10 మీటర్ల ఎత్తు వరకు అనుమతులు. పైరెండు విధానాలు మానుకోట మున్సిపాలిటిలోనే అనుమతులు తీసుకోవాలి. సింగిల్ విండో విధానంలో 600 నుంచి 1200 గజాల వరకు రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ కంట్రీప్లానింగ్ వరంగల్‌లో, 12,000 గజాల కంటే ఎక్కువ అయితే హైదరాబాద్ డైరెక్టర్ ఆఫ్ టౌన్ కంట్రీ ప్లానింగ్‌లో అనుమతులు తీసుకోవాలి.



టీఎస్ బీపాస్ విధానంలో లే అవుట్ తీసుకుని చేసిన వెంచర్

మున్సిపాలిటీలో 750 గృహ నిర్మాణ అనుమతులు

మున్సిపాలిటీలో మొదట దరఖాస్తులు తిరస్కరణకు గురి కాగా ప్రస్తుతం సరైన పత్రాలు లేనివి మాత్రమే తిరస్కరిస్తున్నారు. ఆ విధానం అమలు నాటి నుంచి నేటి వరకు 750 గృహ నిర్మాణ అనుమతులు ఇచ్చినట్లు టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు.

> **నిబంధనల ప్రకారం ఉంటేనే అనుమతులు**
>
> మానుకోట మున్సిపాలిటీ పరిధిలో నిబంధనల ప్రకారమే గృహ నిర్మాణ అనుమతులు, లేఅవుట్ అనుమతులు ఇస్తున్నాం. నిబంధనల ప్రకారం లేకుంటే తిరస్కరిస్తున్నాం. లేఅవుట్ లేకుండా వెంచర్‌లు చేస్తున్నా వారిపై చర్యలు తీసుకుంటున్నాం. అలాంటి ప్లాట్లు కొనుగోలు చేసి నష్టపోవద్దు.
>
> – టీపీఓ నవీన్, మానుకోట

సంక్షిప్త సమాచారం

సాదాసీదాగా మండల సభ

కొత్తగూడ: మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపీపీ బానోతు విజయరూప్‌సింగ్ అధ్యక్షతన సాదాసీదాగా జరిగింది. వివిధ శాఖల అధికారులు వారి కార్యకలాపాలను వివరించారు. నూతన ప్రభుత్వం నుంచి వచ్చే దిశా నిర్దేశాలను బట్టి రెవెన్యూ పనులు నిర్వహిస్తామని తహసీల్దార్ రమాదేవి సూచించారు. ఎన్నికలు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈసమావేశంలో ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎంపీ కవిత పరామర్శ

కేసముద్రం: మండలంలోని అమీనాపురం గ్రామానికి చెందిన పురం తేజమ్మ, కేసముద్రంస్టేషన్‌కి చెందిన సీహెచ్.సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈమేరకు బుధవారం ఎంపీ మాలోతు కవిత బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె వెంట మార్కెట్ మాజీ చైర్మన్ పర్కాల శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో విద్యార్థి




మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని రెడ్యాల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి జె.పండు మహారాష్ట్రలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో జరిగిన ఖోఖో పోటీల్లో పాల్గొన్నాడని హెచ్‌ఎం వెంకటరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ధరావత్ మోహన్ నాయక్ బుధవారం తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక

గూడూరు: తాపీ మేస్త్రీ సంఘం మండల అధ్యక్షుడిగా మర్రిమిట్టకు చెందిన చెల్పూరు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా గూడూరు చెంద్రుగూడేనికి చెందిన ఎండి. హుస్సేన్‌ను బుధవారం సంఘం ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఎండి. బిక్కంసాబ్, కోశాధికారిగా నాంపల్లి వెంకన్న, మిల్లర్‌ల అధ్యక్షుడిగా దాసరి ప్రభాకర్, సెంట్రింగ్ అధ్యక్షుడిగా చెల్పూరు రాజు, సభ్యులుగా సట్ల వెంకన్న, కర్దుల లక్ష్మీనారాయణ, ఇనుముల వెంకన్న, గౌరవ అధ్యక్షుడిగా చిన్ని, కత్తి వెంకన్న ఎన్నికయ్యారు

అయ్యప్ప మాలధారులకు ముస్లిం భిక్ష



డోర్నకల్: మండలంలోని తొడేళ్లగూడెం గ్రామంలో అయ్యప్పమాల ధరించిన భక్తులకు మండల కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మియా దంపతులు బుధవారం భిక్ష కార్యక్రమం నిర్వహించి మత సామరస్యాన్ని చాటారు.

అయ్యప్పస్వామి పడిపూజ

కురవి: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ మైదానంలో మంగళవారం రాత్రి కురవి అయ్యప్పస్వామి భక్త బృందం ఆధ్వర్యంలో బాదె నాగయ్య, గజ్జెల్ల వీరన్న నేతృత్వంలో వైభవోపేతంగా అత్యంత భక్తి శ్రద్ధలతో అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమం నిర్వహించారు.

బడిబయట పిల్లల గుర్తింపు సర్వే



పెద్దవంగర: విద్యాశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బడి బయట పిల్లల గుర్తింపు సర్వే మండల వ్యాప్తంగా కొనసాగుతోంది. బుధవారం మండలంలోని చిన్న వంగరలో సర్వే నిర్వహించగా ఇద్దరు పిల్లలు పాఠశాలకు వెళ్లడం లేదని తేలింది. జలగం మహేష్ అనే విద్యార్థిని చిన్న వంగర ప్రాథమికోన్నత పాఠశాలలో, యాసారపు రాజేష్‌ను పెద్దవంగర ఉన్నత పాఠశాలలో చేర్పించినట్లు సీఆర్‌పీ వేముల సంతోష్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రతాప్‌రెడ్డి, వెంకయ్య, ఉపాధ్యాయులు సదయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నివాళి

మహబూబాబాద్ అర్బన్: బాస్కెట్ బాల్ క్రీడాకారుడు యాదగిరి బాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా జిల్లా కేంద్రంలోని బాస్కెట్ బాల్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు బుధవారం యాదగిరి చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో సెక్రటరీ ముల్లంగి ప్రతాప్ రెడ్డి, బాధ్యులు చీకటి చంద్రయ్య, వంగ రమన్న, మోహన్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, కుమార్‌స్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రెండో రోజుకు చేరిన తపాలా ఉద్యోగుల సమ్మె

గార్ల: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గార్ల పోస్టాఫీస్ ఎదుట గ్రామీణ తపాలా ఉద్యోగులు చేస్తున్న సమ్మె బుధవారం 2వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెను ఉద్దేశించి గ్రామీణ తపాలా ఉద్యోగురాలు ఎస్‌కె జమీలాబేగం మాట్లాడారు. కొన్నేళ్లుగా చాలీచాలని వేతనంతో విధులు నిర్వహిస్తూ ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాన్ని పోషించలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమను రెగ్యులరైజ్ చేసి స్కేలు ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో ఉద్యోగులు అరుణ్‌కుమార్, చంద్రశేఖర్, ముజీబ్, సురేష్, ప్రవీణ్, నవీన్, బాలరాజు, మణికంఠ, ప్రకాష్, కవిత, మహేష్, వేణుగోపాల్, అనూష, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ: కమలేష్ కమిటీ రూపొందించిన సిఫారసులను వెంటనే అమలు చేయాలని పోస్టల్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. న్యాయమైన తమ డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. సమ్మెలో రవికుమార్, లక్ష్మినారాయణ, రాములు, శిరీష, లక్ష్మణ్, స్వాతి పాల్గొన్నారు.